

# సనాతన ధర్మ సేవా గ్రామమ్



## పొదిలి, ఒంగోలు దగ్గర, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

యువతలో, రాబోయే తరాలలో సనాతన ధర్మాన్ని పునరుద్ధరించడం, ప్రచారం చేయడం ఈనాడు చాలా అవసరంగా మారింది. యువతలకు మన సంస్కృతితో అనుసంధానం కావడానికి మరియు అవగాహన పెంచడానికి వారికి అనుకూలమైన వాతావరణాన్ని అందించి తద్వారా వారు పాల్గొనడం, అవకాశాలను అభివృద్ధి చేయడం మరియు వాళ్ళని అందుబాటులో ఉంచడం ఎంతో ముఖ్యంగా భావించడం జరిగింది.

ఈనాటి ఆధునిక యుగపు యువతీయువకులు మరియు చిన్నారి పిల్లల్లో సనాతన ధర్మ జీవన విధానానికి బీజాలు నాటాలనే ఉద్దేశ్యంతో శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు 'సనాతన ధర్మ సేవా గ్రామం' పేరుతో ఈ ఉదాత్తమైన మరియు విశిష్టమైన సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

స్థానిక కమ్యూనిటీని బలోపేతం చేయడానికి, 6వ తరగతి నుంచి 12వ తరగతి దాక, పిల్లల కొరకు ఒక స్కూలు ప్రారంభించబడుతుంది. శిల్పకళ, నాదస్వరం;గోశాల, దేవాలయం, వ్యవసాయం మరియు ఛారిటబుల్ ఆర్గనైజేషన్ పరిపాలనపై సెర్టిఫికేట్ కోర్సులు, వీటిలో శిక్షణ ఇవ్వడానికి **స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్** ప్రారంభించడానికి ఒక ప్రణాళిక రూపొందిచబడింది. స్థానికుల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఒక పబ్లిక్ హెల్త్ సెంటర్ ను కూడా ఇది కలిగి ఉంటుంది. ఇది ఒక స్పోర్ట్స్ సెంటర్ ను కూడా కలిగి ఉంటుంది, దీనిలో స్థానిక ప్రజలందరూ క్రీడ శిక్షణ పొందవచ్చు మరియు నైపుణ్యాన్ని సాధించవచ్చు. 31 ఎకరాలకు పైగా విస్తరించిన ఒక సుందరమైన ప్రకృతి దృశ్యంతో తయారయ్యే ఈ ప్రాజెక్ట్, స్థానిక సమాజానికి అనేక విధాలుగా సేవలందించే ఒక సంస్థగా ఉండాలని భావిస్తోంది.

వేదాలు, శాస్త్రాలు మరియు ఇతర ధార్మిక విషయాల అధ్యయనంతో పాటు ఆధునిక విద్యను అందించడం ద్వారా, విద్య యొక్క అందమైన సమీకృత వేదికను అందించాలని ఈ ప్రాజెక్ట్ ప్రతిపాదిస్తుంది. ప్రతిపాదిత ప్రణాళిక యొక్క సమగ్ర జాబితా దిగువ పేర్కొన్నవిధంగా అందించబడింది: పొదిలి ఒంగోలుకు పశ్చిమాన 50 కి.మీ.ల దూరంలో శ్రీశైలం మార్గంలో ఉంది. ఇది రైలు మరియు రోడ్డు మార్గాల ద్వారా బాగా అనుసంధానించబడి ఉంది.

**శిక్షణ** : సాధారణ ప్రజల కొరకు **శ్రీ కంచి కామకోటి శంకర విద్యాలయం,** 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులను సి.బి.ఎస్. ఇ. లేదా స్టేట్ సిలబస్ కు నమోదు చేయడం.

**శ్రీ కామాక్షి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్** స్థానిక ప్రజలకు శిల్పకళ, కుండలు తయారీ, హార్టికల్చర్ మరియు అగ్రికల్చర్, టైలరింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, కార్పెంట్రీ, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మరియు డ్రైవింగ్ మొదలైన వాటిలో నైపుణ్యం పొందే విధముగా శిక్షణ ఇవ్వడం.

సంస్కృతం మరియు సనాతన ధర్మంపై దృష్టి సారించి వైదిక అధ్యయనాలను ప్రచారం చేయడానికి **శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి ఇనిస్టిట్యూట్ ఫర్ సంస్కృత అండ్ వేదిక్ స్టడీస్.**

విస్తృతమైన గ్రంథాలయంతో పాటు వేదాలు, వేదాంగాలు మరియు ఉపనిషత్తుల యొక్క వివిధ అంశాలపై పరిశోధన కోసం **శ్రీ శంకర అద్వైత పరిశోధనా కేంద్రం.**

**వసతి గృహం** : శ్రీ శంకర వసతి గృహం అనే పేరుతో, వైదిక విద్యార్థుల మరియు అధ్యాపకుల కోసం పూర్తి స్థాయి ఆచారానికి అనుగుణంగా వంట గది మరియు భోజన సదుపాయంతో, ఆధునిక వంట సౌకర్యాలతో ఉంటుంది. ప్రతి గదిలో ముగ్గురు విద్యార్థులు ఉండడానికి వీలుగా, 100 మందికి పైగా విద్యార్థులు ఉండే విధంగా ఉంటుంది. ప్రతి తరగతి సప్త ఋషుల పేరుతో వైదిక బోధన కోసం ఉంటాయి. అదే విధంగా హాళ్లు, ఆడిటోరియంలు మరియు పరీక్షా గదులు మొదలైన వాటికి భారతదేశపు గొప్ప సాధువుల పేరు పెట్టబడుతుంది.

వేదపండితులు, అధ్యాపకుల సందర్శనకు పూర్తిస్థాయి ఆధునిక అతిథి గృహం.

**శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి ఆరోగ్య కేంద్రం** స్థానిక ప్రజలకు అవుట్-పేషెంట్ సేవలను అందించడం మరియు ప్రాజెక్ట్ కాంప్లెక్స్ లో చదివే విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణ అందించడం కోసం నిర్వహించబడుతుంది.

**సాంస్కృతిక మౌలిక సదుపాయాలు** : అరుదైన భారతీయ గోవుల పెంపకం మరియు వృద్ధ ఆవుల సంరక్షణ మరియు భద్రత కొరకు దృష్టిసారించే పూర్తి స్థాయి గోశాల. వివిధ హోమాలు మరియు యాగాలకు శిక్షణ మరియు నిర్వహించడానికి యాగశాల.

**హనుమాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్** పేరుతో వ్యాయామశాల.. అశ్విని నుండి రేవతి వరకు ప్రతి 27 నక్షత్రాలకు మొక్కలతో నక్షత్ర వనం పై దృష్టిసారించి **పుష్ప వాటిక.**

కళ మరియు ఫోటో గ్యాలరీ, వేద గ్రంథాలు మరియు గ్రంథాల ప్రదర్శన సదుపాయం. ఇండోర్ గేమ్స్ మరియు యోగా సెంటర్ కొరకు ఇండోర్ స్పోర్ట్స్ రూమ్.

**మీ అందరికి ఒక నివేదన** : విలువ ఆధారిత విద్యావిధానాల యొక్క బలమైన మరియు సుస్థిరమైన ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడానికి, మన సమాజంలోని అందరు ఏకతాటిపైకి వచ్చి చేతులు కలపడం చాలా ముఖ్యం. రాబోయే తరాల సంక్షేమమే దీని ఏకైక ఉద్దేశ్యం. వాస్తవానికి, ధర్మ పరిరక్షణ యొక్క లక్ష్యానికి దోహదపడే వ్యక్తులకు ఇది ఒక గొప్ప అవకాశం. భక్తులందరూ ముందుకు వచ్చి ఈ ఉదాత్తమైన లక్ష్యసాధనకు ఏ స్థాయిలోనైనా తమ మద్దతును అందించాలని కోరుచున్నాము.

**ఎలా మద్దతు ఇవ్వగలరు?** ఈ యోగ్యమైన మరియు శ్రేష్టమైన కార్యానికి స్పాన్సర్ చేయడానికి దాతలుగా మీ మద్దతును మేము అభ్యర్థిస్తున్నాము. **మీరు రూ. 51,000/-విరాళంతో పోషకుడిగాను, రూ. 1,00,001/- విరాళంతో రాజపోషకుడి గాను మరియు రూ.5,00,001/- లేదా అంతకంటే ఎక్కువ విరాళంతో మహారాజపోషకుడిగా పాల్గొనవచ్చు.** ఇంకా రూ. 1,116/- యొక్క చిన్న విరాళంతో మీరు సభ్యత్వం పొందవచ్చు. నిర్ణీత మొత్తంలో నెలవారీ విరాళం ఇవ్వడానికి కూడా మీరు ఎంచుకోవచ్చు. మీరు I N R లేదా విదేశీ కరెన్సీలో విరాళం ఇవ్వడానికి కూడా వీలవుతుంది. ఈ ట్రస్టుకు 80(జి) మినహాయింపు ఉంది, అలాగే అవసరమైన విధంగా రసీదులు అందించడానికి వీలవుతుంది. విదేశ విరాళాలు కూడా FCRA కింద అర్హులే.